



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం


**Voice of the leader**

తుఫానుపై ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలి. బాధితులకు అవసరమైన చర్యలు చేపట్టాలి. టీడీపీ శ్రేణులు బాధితులకు అండగా నిలవాలి.



వాతావరణం
25° మబ్బుగా ఉంటుంది
సోమ 27° | మంగళ 28° | బుధ 30°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# చరిత్ర పునరావృతం

## నాడు తెలుగు జాతికోసం – నేడు రాష్ట్ర భవితకోసం

తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం దిశగా పయనిస్తున్నది. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తాజా పర్యటనలను పరికిస్తే అది నిజమేననిపిస్తోంది. అడుగడుగునా జనం నీరాజనం పడుతున్నారు. వృద్ధులు, మహిళలు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలుకుతున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా యువత చంద్రబాబును వెన్నంటి వుంటూ సంఘీభావం ప్రకటిస్తోంది. పార్టీ ఆవిర్భావం నాటి పరిస్థితులు పునరావృతం అవుతున్న సూచనలు కన్పిస్తున్నాయి. అప్పట్లో పార్టీ

> టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనలకు ప్రాంతాలకు అతీతంగా లభిస్తున్న ఆదరణ 1983 నాటి పరిస్థితులను తలపిస్తోంది. నాడు తెలుగుజాతికోసం, నేడు రాష్ట్ర భవిత కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమంలో విజయసంకేతం స్పష్టంగా కనిస్తోంది.

వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు సభలకు "నేల ఈనిందా ఆకాశం బద్ధలయిందా!" అన్న రీతిలో జనం పోటెత్తారు. ఊరూ వాడా ఏకమై జైకొట్టారు. అశేష జనసంద్రాన్ని దాటుకుంటూ నిర్దేశిత ప్రదేశానికి వెళ్లేటప్పటికి గంటలు, కొన్ని సందర్భాలలో రోజులు జాప్యం జరిగేది. అయినా గుడ్డి దీపాల వెలుతురులో తమ జీవితాలలో వెలుగులు నింపే రామన్న కోసం ఆకలి దప్పులు మరచిపోయి జనం ఎదురు చూసేవారు. నాలుగు దశాబ్దాల అనంతరం సరిగ్గా అదే సన్నివేశం గోచరిస్తోంది. భవిష్యత్‌కు భరోసానిచ్చే చంద్రన్న కోసం చలి, జోరువానను సైతం లెక్క చేయకుండా ప్రజలు ఎదురుతెన్నులు చూస్తున్నారు. చంద్రబాబు సభలకు ప్రజానీకం స్వచ్ఛందంగా తరలిరావడం రాష్ట్రంలో భవిష్యత్ రాజకీయ మార్పులకు సంకేతంగా భావించవచ్చు. చంద్రబాబును చూసి, ఆయన మాటలు వినేందుకు అర్ధరాత్రి వరకు ప్రజానీకం వేచి చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించే సమయానికి ప్రభుత్వం పట్ల ప్రజలలో వ్యతిరేకత తారాస్థాయిలో ఉంది. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంపై ఎన్టీఆర్‌కు వున్న నిబద్ధత ప్రజానీకాన్ని మంత్రముగ్ధుల్ని చేసింది. 1983లో జరిగిన ఎన్నికలలో టీడీపీకి పట్టం గట్టారు. సరిగ్గా 40 యేళ్లకు రాష్ట్రంలో పరిస్థితులు అదేవిధంగా వున్నాయి. టీడీపీకి పట్టంగట్టడం ద్వారా గత ఎన్నికలలో తాము చేసిన తప్పును సరిదిద్దుకోవాలన్న పశ్చాత్తాపం కనిపిస్తున్నది. ఈ స్థితిలో చంద్రబాబు మాత్రమే తమ రక్షకుడు అన్న భావన చాలామందిలో వ్యక్తం అవుతున్నది.

LISTEN | WATCH

**అభిప్రాయం**

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు సమంజసమేనా?



| 88% | 7% | 5% |
|---|---|---|
| కాదు | అవును | చెప్పలేం |

రేపటి ప్రశ్న : పెరిగిన రైతు ఆత్మహత్యలకు వైసిపి ప్రభుత్వ విధానాలే కారణమా?

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**




ఎక్కడికీ పోతావు, చిన్నవాడా!?

## తీవ్ర వాయుగుండంగా మాండూస్

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాను మాండూస్ మరింత బలహీనపడి వాయుగుండం మారింది. శుక్రవారం అర్ధరాత్రి దాటాక శ్రీహరికోట మధ్య మహాబలిపురం సమీపంలో తీరం దాటిన విషయం తెలిసిందే. ఆ తర్వాత క్రమంగా వాయువ్య దిశలో పయనిస్తున్న మాండూస్ శనివారం మధ్యాహ్నానికి మరింతగా బలహీనపడి వాయుగుండంగా మారిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. తీరం దాటే సమయంలో తమిళనాడులోని చాలా చోట్ల బలమైన ఈదురు గాలులు వీచాయి. చాలాచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోనూ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. చలిగాలులు వణికిస్తున్నాయి. ఏపీలో అత్యధికంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలో 125.75, తిరుపతి జిల్లా నాయుడుపేటలో 145 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవవచ్చని వాతావరణ శాఖ తెలిపింది.


రాష్ట్రీయం పేజీ 7



తిరుపతిలో కుంభవృష్టి

సంపాదకీయం పేజీ 8




నాయకుడిగా తనను తాను మలుచుకున్న లోకేశ్

ప్రజావాణి పేజీ 9



ఓటర్ల నమోదులో ఏపీలోనే అవకతవకలు

ప్రత్యేకం పేజీ 10



కలంకారికి ప్రాణం పోస్తున్నారు

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఒక్క చాన్స్ పేరుతో ప్రజలను వైసిపి మభ్యపెట్టింది.
అధికారంలో వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసింది.
అర్హులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అదడం లేదు.

- కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే



సహకరించండి

పిలుపు

## వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకూ పోరాటం చేయాలి

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దె దించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బెవర రాము, టీడీపీ అధికార ప్రతినిధి జి. చిట్టిబాబు పిలుపునిచ్చారు. శనివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అభిప్రాయాలు సేకరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఇలాగైతే ఎలా

## రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పాలన అధ్వాన్నం

విశాఖజిల్లా, మాడుగుల నియోజకవర్గం మాడుగుల మండలం కే. జె పురంలో శనివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు కరపత్రాలు పంచుతూ, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ 9261292612 ఫోన్ నెంబర్ కు వారి మొబైల్ నుండి మిస్డ్ కాల్ ఇప్పించారు. వైసీపీ ప్రభుత్వ పాలన అధ్వాన్నంగా ఉందని ఆయన విమర్శించారు.

రాసిపెట్టుకోండి

## వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరడం ఖాయం

కురుపాంలో వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేయడం ఖాయమని జియ్యమ్మవలస మండలం చినమేరంగిలో టిడిపి ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న అన్నారు. చంద్రబాబు హయాంలోనే 200 పింఛను రూ.2000 చేస్తే ఈ ప్రభుత్వం నేటికీ రూ.3000 చేయలేకపోయిందని అన్నారు. చంద్రబాబు 10 రెట్లు పింఛన్ పెంచి ప్రజలకు మేలు చేస్తే ఈ ప్రభుత్వం 10 రెట్లు ఇసుక, ఇనుము, లిక్కర్ ఇలా ఇతర ధరలు భారీగా పెంచిందన్నారు.



# దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలి

- వైసిపి పాలనలో మహిళలకు రక్షణ కరువు
- మాజీ ఎమెల్యే కోళ్ల లలితకుమారి

రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దుర్మార్గ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పిలుపునిచ్చారు. శృంగవరపుకోట నియోజకవర్గం వేపాడ మండలం వల్లంపూడి గ్రామంలో శనివారం వేపాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొంప వెంకట్రావు ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో గడపగడపకు వెళ్లి వైసిపి పాలనలో వైఫల్యాలపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాలనలో మహిళలకు భద్రత లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీల మోతతో సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి అధికారం కట్టబెట్టే విధంగా కృషి చేసి, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.

# వైసీపీ ప్రభుత్వం పాలన రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసింది

వైసీపీ పాలన రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లా, మండపల్లి గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఎటువంటి అభివృద్ధి లేకపోవడంతో రాష్ట్రం ఎడారిలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేలా కృషి చేయాలని ఆయన కోరారు. కురయ్య, కామేష్, శ్రీను, పూర్ణ, హరి బాబు, రామారావు, ఎస్.కామేష్ పాల్గొన్నారు.

దారుణం

## సంక్షేమ పథకాల పేరుతో మోసం

సంక్షేమ పథకాల పేరుతో మోసం చేస్తున్నారని, ఈ విషయాన్ని ప్రజలకు తెలిసేలా కార్యకర్తలు, నాయకులు వారికి వివరించాలని అశోక్ కోరారు. ప్రజలు చెప్పే సమస్యల్ని రాసుకుని వాస్తవాలు తెలిసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.



## కక్షసాధింపు రాజకీయాలతోనే పరిశ్రమలు వెనుకడుగు

శ్రీకాకుళం జిల్లా, పలాస నియోజకవర్గ, మందస మండలం, కొంకడాపుట్టి గ్రామ పంచాయతీలో శుక్రవారం రాత్రి టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి చేపట్టారు. టీడీపీ మండల అధ్యక్షుడు బావన దుర్యోధన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. కక్ష సాధింపు రాజకీయాలతో రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదన్నారు. ఉన్న కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, ఇప్పటికైనా విజ్ఞులైన ప్రజలు చంద్రబాబులాంటి విజనరీ నాయకులు అవసరాన్ని గుర్తించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి దేబాసిస్ పండా, ఐటీడీపీ మండల కన్వీనర్ తలగాన రాజశేఖర్, కొంకడాపుట్టి మాజీ సర్పంచ్ మాలతి మురళి, మండల సీనియర్ నాయకులు సారి ఢిల్లీశ్వరరావు, పాల్గొన్నారు.



LISTEN

సీఎం జగన్ పాలనతో ప్రజలు విసుగు చెందారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ తెలిపారు. శ్రీకాకుళం జిల్లా, మెలియాపుట్టి మండలంలోని పెద్ద లక్ష్మీపురంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికిలో ఆయన పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది. ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. నిత్యావసరాల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఎక్కడ చూసిన దోపిడీ, దౌర్జన్యం.

-గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే



## సంక్షిప్తం

అబద్ధాలు

### అన్ని విధాలా ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రస్తుతం అందుతున్న పథకాలు రద్దు చేస్తారంటూ వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని దీనికి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని వేదికగా చేసుకుని ప్రజలకు వివరించా లని రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. అనపర్తిలో క్లస్టర్-1 అధ్యక్షుడు తమలంపూడి సుధాకరరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాలను వివరించారు.

మద్ధతుకోసం

### ఉపాధి కూలీల వద్దకు ఇదేమి ఖర్మ రాష్ట్రానికి

జిల్లాలోని బుట్టాయగూడెం మండలం, కెఆర్ పురంలో ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీల వద్దకు వెళ్ళి తెలుగుదేశం పార్టీ చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం గురించి వివరించారు. వైసీపీ పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిపై పోరాటానికి మద్ధతుగా 091- 92612 92612 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని టీడీపీ అధికారులు కోరారు. సానుకూలంగా స్పంది ంచిన ప్రజలు వెంటనే మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలియజేశారు.

అభినందన

### మాజీ మంత్రి పితాని జన్మదిన వేడుకలు

రాజమహేంద్రవరంలోని ఆనంద్ రెజెన్సీ హాల్‌లో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకాశాన్నంటిన నిత్యావసరాల ధరలు : మాజీ ఎమ్మెల్యే జయమంగళ

-కొట్టాడలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'
- టిడిపి మాజీ ఎమ్మెల్యే జయమంగళ

ఏలూరుజిల్లా కైకలూరు నియోజకవర్గం కొట్టాడ గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని, పేదవారు కొనే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డీ సాధికార కమిటీ అధ్యక్షులు బలే ఏసురాజు , మాజీ ఎంపీటీసీ సైదు రాంబాబు, సైదు కామేష్, బలే గొల్లరాజు, సైదు ఏడుకొండలు, జయరాజు, సైదు రాముడు, తదితరులు పాల్గొన్నారు.



LISTEN

కొయ్యలగూడెం మండలం బిల్లిమిల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నిమ్మగడ్డ రవీంద్రనాథ్, షేక్ సిద్ధు, సీనియర్ నాయకులు గెడ గరటయ్యబాబు, తెలుగుమహిళా ఉపాధ్యక్షురాలు కాకి లక్ష్మి, ఆకుమర్తి సురేష్ తదితరులు.

## మహిళలు దాచుకున్న అభయహస్తం సొమ్మూ లాగేశాడు

మహిళలు దాచుకున్న రూ.214 కోట్లు అభయహస్తం సొమ్మును లాగేసిన ఘనుడు సీఎం జగన్. ఓటుద్వారా మహిళలే అతనికి బుద్ధి చెప్పాలని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ మాకిరెడ్డి బీఎన్ఎస్ పూర్ణిమ పిలుపునిచ్చారు. అల్లవరం మండలం గోడిలో కడలి అచ్యుతం స్వగృహం వద్ద తెలుగు మహిళ మాటామంతి సమావేశం జరిగింది. జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేదని మహిళలు ధ్వజమెత్తారు. పాదయాత్రలో జగన్ మద్యపాన నిషేధం చేస్తానని మాట తప్పి మద్యం ధరలు పెంచారని. కేంద్రం ఇస్తున్న ఉచిత బియ్యం కూడా పేదలకు చేరడం లేదు.

కష్టాలు

### అమ్మఒడిలోనూ మోసాలు

చంద్రబాబు పాలనలో పేదలకు పంచదార, కంది పప్పు ఇచ్చేవారు. అమ్మఒడిలో జగన్ మోసా లను మహిళలు గుర్తించా లన్నారు. మాటా మంతి కార్యక్రమంలో నియోజక వర్గ టిడిపి మహిళా నేతలు గెల్లా మీనాకుమారి, భారతి, విజయలక్ష్మి పేర్కొన్నారు.

ఆవేదన

### అస్తవ్యస్త పాలనపై పోరాటానికి మద్దతు ఇవ్వండి: బొరగం

కొయ్యలగూడెం మండలం, దిప్పకాయలపాడు, బిల్లిమిల్లిలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పాల్గొని ప్రజల వద్దకు నేరుగా వెళ్లి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వివరి ంచారు. వైసిపి అస్తవ్యస్త పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని నమోదు చేసుకుని తెలుగుదేశం పార్టీ ప్రజల తరుపున చేస్తున్న పోరా టానికి మద్దతుగా 091- 92612 92612 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో పార్టీ నేతలు నిమ్మగడ్డ రవీంద్రనాథ్, షేక్ సిద్ధు, గరటయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.



LISTEN

ప్రత్తిపాడు మండలం ఏలూరులో ఇదేమి ఖర్మ రాష్ట్రానికిలో దరఖాస్తులు నింపి సమస్యలు వివరిస్తున్న సుంకర సోమరాజు తదితరులు

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసీపీ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉంది. చివరకు అన్ని వర్గాల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ బాధిత జాబితాలో చేరుతున్నారు.

– చదలవాడ అరవిందబాబు, టిడిపి నరసరావుపేట ఇన్‌చార్జి



కలిసికట్టుగా..

ఆగ్రహం

## తొందరలోనే ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం : దేవదత్

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా ఏ.కొండూరు మండలం కోడూరు గ్రామంలో శనివారం టిడిపి తిరువూరు ఇన్‌చార్జి శావల దేవదత్ పర్యటించారు. ఇంటింటికీ తిరిగిన ఆయన ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని, అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు.

ఆవేదన

## దుర్మార్గపు పాలనకు త్వరలోనే చరమగీతం

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట పట్టణంలోని 03, 18 వార్డుల్లో శనివారం టిడిపి ఇన్‌చార్జి చదలవాడ అరవిందబాబు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జోరువానలో సైతం అరవిందబాబుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

ఆందోళన

## చింతపల్లి గ్రామంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట మండలం చింతపల్లి గ్రామంలో శనివారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం జరిగింది. టిడిపి పెదకూరపాడు ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లారు. ఇంటింటికీ తిరిగి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అసమర్థతను ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు.

# నిండా ముంచిన మాండుస్ తుఫాను : రైతులకు కోలుకోలేని దెబ్బ

ప్రభుత్వ తప్పిదం

అనుకున్నదే అయ్యింది.. మాండుస్ తుఫాను రైతులను నిండా ముంచేసింది. వాతావరణ శాఖ చెప్పినట్టుగానే శుక్ర, శనివారాల్లో కురిసిన వర్షాలు వరిపంటను కోలుకోలేని దెబ్బతీశాయి. శుక్రవారం మధ్యాహ్నం నుంచి వర్షం భారీగా కురవడంతో చాలాచోట్ల కట్టివేత పనులు నిలిపివేశారు. కూలీల కొరత కారణంగా కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో కట్టివేత పనులు చేయకుండానే పనలపైనే వరిని వదిలేశారు. యంత్రాల ద్వారా కోతలు పూర్తిచేసిన పొలాల్లోని ధాన్యాన్ని రైతులు ఇళ్ల వద్ద, పొలం సమీపంలోని మెరక ప్రాంతాల్లో రాశులుగా పోసి ఉంచారు. వాతావరణంలో మార్పుల కారణంగా ధాన్యం ఆరబెట్టేందుకు అవకాశం లేకపోవడంతో పరదాలు కప్పి ఉంచారు. సంచుల కొరత, మిల్లు యజమానులు ధాన్యం దింపుకోకపోవడం తదితర ఇబ్బందులతో అధిక శాతం ధాన్యం పొలాల వద్ద రాశులుగానే ఉండిపోయింది. జిల్లా వ్యాప్తంగా ధాన్యం రవాణాకు సరిపడినన్ని వాహనాలు సకాలంలో సమకూర్చలేక పోయారు. దీంతో ఎక్కడి ధాన్యం అక్కడే ఉండిపోయింది. ఫలితంగా ఆరబెట్టిన ధాన్యం తడిచిపోయి మొలకలెత్తే పరిస్థితి ఏర్పడింది.

రైతు సంకటం

### నేల వాలుతుందనే భయం

తుఫాను తీరం దాటే సమయంలో భారీ గాలులు వీస్తాయని కోతకు సిద్ధంగా ఉన్న వరిపంట నేలవాలుతుందని, వరిపైకి నీరుచేరి రెండు రోజులు నిల్వ ఉంటే కంకులు మొక్క మొలిచిపోతాయని రైతులు చెబుతున్నారు.



LISTEN

'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం దావుపల్లి తండాలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతున్న టిడిపి మాచర్ల ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి



LISTEN

గుంటూరు నగరంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న నసీర్ అహ్మద్, పార్టీ శ్రేణులు

ఫైర్

## అన్ని వర్గాల వారిని మోసం చేసిన సీఎం జగన్ : గద్దె

తమకేదో చేస్తాడనే నమ్మకంతో అన్ని వర్గాలవారి నమ్మకాన్ని సీఎం జగన్ వమ్ము చేశారని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని 14వ డివిజన్ పుట్టరోడ్డులో గద్దె పర్యటించారు. స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం షేక్ ఫాతిమాకు రూ.15 వేల విలువ చేసే తోపుడు బండి, పి.రామారావుకు రూ.20 వేల విలువ చేసే ప్లాట్‌ఫాం రిక్షాను గద్దె తన సొంత నిధుల నుంచి అందజేశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ గతంలో ఎవరిపైనైనా దాడి చేసినా, యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా ప్రభుత్వం శిక్షిస్తుందనే భయం ఉండేదని. జగన్ ప్రభుత్వంలో మాత్రం ఎవరూ ఏమీ చేయరనే ధైర్యం ఏర్పడిందన్నారు. హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నా ప్రభుత్వం తీసుకున్న చర్యలేమీ లేవన్నారు. జగన్ ప్రభుత్వంలో గంజాయి విక్రయాలు జరిగినట్లుగా ఏ ప్రభుత్వంలో జరగలేదన్నారు. అనంతరం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని 14వ డివిజన్ పుట్టరోడ్డులో టిడిపి నేత కేశినేని శివనాథ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ ప్రారంభించారు.

# దక్షిణ కోస్తా

చైతన్యరథం



ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైంది. నిరుద్యోగులకు ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అన్న జగన్‌కు ఆ ఊసే లేకుండా పోయింది. జనవరి కూడా దగ్గరపడుతోంది.
- బొల్లినేని రామారావు, మాజీ ఎమ్మెల్యే, ఉదయగిరి

https://www.telugudesam.org/

ఆలోచించండి

విశరణ

## చిన్నారులకు నిత్యావసరాలు అందజేత

కావలి వెంగళరావు నగర్‌లో ఉన్న సంయుక్త సేవాసంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో 18 మంది పేద పిల్లలకు విద్య వైద్యం సంరక్షణ విభాగం ద్వారా నిత్యావసరాలు, బియ్యం, రూ.1,000లతో పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్.పి.పద్మజ విచ్చేసి పేద పిల్లలకు నిత్యావసర వస్తువులు బియ్యం పోస్టాఫీసు పుస్తకాలు అందించారు.

ఇదేం తీరు

## చెత్త' పాలనకు స్వస్తి చెప్పాలి : కందుల

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చెత్త పాలన సాగిస్తున్నారని, దానికి స్వస్తి పలికేందుకు వచ్చే ఎన్నికలో టిడిపిని గెలిపించాలని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

తెలుసుకోండి

## మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చింది టిడిపినే

మైనారిటీలకు ప్రాధాన్యత కల్పించింది టిడిపినే అని ఒంగోలు పార్లమెంటు ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తర్ షేక్ హుస్సేన్ అన్నారు. కంభంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ముస్లిం యువతుల వివాహానికి లక్ష ఇస్తామని చంద్రబాబు ప్రకటించిన విషయం తెలిసిందే.



LISTEN

రైతులకు నాసిరకం వేరుశనగ విత్తనాలు అందించారని భూపసముద్రంలో ఆందోళన నిర్వహిస్తున్న మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు

# రైతులను మోసం చేస్తున్న విత్తనాభివృద్ధి సంస్థ : కాల్వ

మోసం గురు

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రబీలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తనాలు నాసిరకంగా ఉన్నాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కలెక్టరుకు లేఖ పంపారు. విత్తనం వేరుశనగ సేకరణలో అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగా విత్తనాభివృద్ధి సంస్థకు నాసిరకం కాయలు అందినట్లు తెలుస్తోందన్నారు. రెండు రోజుల క్రితం తాను గుమ్మగట్ట మండలం భూపసముద్రం గ్రామంలో పర్యటించిన సమయంలో నాసిరకం విత్తనాలపై పలువురు రైతులు ఫిర్యాదు చేశారన్నారు. అక్కడి రైతుభరోసా కేంద్రం ద్వారా ఇచ్చిన నాసిరకం కాయలను చూపించి ఆవేదన వ్యక్తంచేశారన్నారు. తన పర్యటనలో విత్తనం కాయలను పరిశీలించిన ఫోటోలను కూడా పరిశీలన కోసం పంపుతున్నానన్నారు. సదరు విత్తనాలను భూమిలో వేస్తే 40శాతం కూడా మొలకలు వచ్చే అవకాశం లేదని రైతులు చెబుతున్నారన్నారు. రబీ సీజనులో రైతులకు సుమారు 40శాతం సబ్సిడీతో విత్తనం అందిస్తున్నారని, రాయితీ పోను రైతు క్వింటాలుకు రూ. 5400దాకా చెల్లిస్తున్నారన్నారు.

గతంలో ప్రభుత్వం సరఫరా చేసే విత్తనం వేరుశనగ ఎంతో నాణ్యతగా ఉండేదని గుర్తు చేశారు. వివిధ దశల్లో తనిఖీల తరువాతే విత్తనం రైతుకు చేరేదన్నారు.

ఇదేం చోద్యం

### నాసిరకం విత్తనాలు ఇవ్వడం తగదు

ప్రభుత్వంపై నమ్మకంతో ముందుగానే డబ్బులు కట్టిన పేదరైతులకు నాసిరకం విత్తనం ఇవ్వడం భావ్యం కాదని కాల్వ శ్రీనివాసులు అన్నారు. విచారణ జరిపించి, నాసిరకం విత్తన సేకరణకు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



LISTEN

మాదక ద్రవ్యాల విచ్చలవిడి సరఫరా అరికట్టాలని డిమాండ్ చేస్తూ నరసరావుపేటలో శనివారం నిరసన వ్యక్తం చేస్తున్న తెలుగు యువత నాయకులు, పార్టీ శ్రేణులు

## నెల్లూరు వ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షం

మాండూస్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో వ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గూడూరులో పంబలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. చిల్లకూరు తిప్పగుంటపాలెంలో ఉప్పుటేరు వాగు ఉప్పొంగింది. గ్రామానికి రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలాలు నీట మునగాయి. వేములపాలెం వాగు ఉప్పొంగటంతో సుమారు పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. స్వర్ణముఖి నది, మామిడి కాలువలలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఒక్క రాజధానిని నిర్మించలేని సీఎం మూడు రాజధానులు నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న ఆయనకు ప్రజలే బుద్ధి చెబుతారు.

- అమరనాథరెడ్డి, మాజీ మంత్రి



సంక్షిప్తంగా..

ఆవేదన

## ఉద్యోగుల జీతాలు, పింఛన్ల పెంపుపై శ్వేతపత్రమివ్వండి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, పింఛన్ల చెల్లింపు జాప్యంపై శ్వేతపత్రం విడుదల చేయాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులరెడ్డి డిమాండ్ చేశారు. కడపలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పదోతేదీ వచ్చినా ఇంత వరకు ఉద్యోగులకు పింఛన్లు చెల్లించకపోవడం దారుణమన్నారు. వచ్చిన ఆదాయాన్ని తమ ఖాతాల్లో వేసుకుని దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు.

ఆందోళన

## ఒక్క చాన్స్ అంటూ వచ్చి అందరినీ మోసం చేశారు..

ఒక్క చాన్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టిన వైసిపి అధికారంలో వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసిందని టిడిపి కర్నూలు పట్టణ అధ్యక్షుడు యల్లప్పనాయుడు, టిఎన్‌టియూసి తాలూకా అధ్యక్షుడు గోపాల్‌నాయుడు విమర్శించారు. స్థానిక చిన్నమసీదు, జీతూరి వీధిలో జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి వైసీపీ పాలన గురించి ప్రజలకు వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కార్యాచరణ

## టిడిపి కడప జిల్లా సమన్వయ కమిటీ సమావేశం

మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి అధ్యక్షతన శనివారం టిడిపి కడప జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. టిడిపి ఉమ్మడి కడప జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ఆయా నియోజక వర్గాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణం 40వ వార్డులో గాంధీజీ విగ్రహం వద్ద శనివారం ఆందోళన చేస్తున్న టిడిపి నేతలు భూమా బ్రహ్మానందరెడ్డి, ఫిరోజ్ తదితరులు

ఆర్డర్ ఆర్డర్

## వెదురూరు తవ్వకాలపై విచారణకు ఆదేశం

కడప జిల్లాలోని ఇసుక తవ్వకాల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని హైకోర్టు కలెక్టర్‌ను ఆదేశించింది. వెదురూరు రీచ్ ఇసుక తవ్వకాల్లో భారీస్థాయిలో అక్రమాలు జరిగాయని పలుమార్లు టిడిపి మైదుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్, టిడిపి కమలాపురం ఇన్‌చార్జి నరసింహారెడ్డి ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ అక్రమాలపై విచారణ చేపట్టాలని టిడిపి జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, మరో ఐదుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, న్యాయమూర్తులు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# తుఫానుతో సీమ అతలాకుతలం : స్తంభించిన జనజీవనం

అన్నదాతలను నిలువునా ముంచిన మాండుస్.. ఒక్కసారిగా పడిపోయిన ఉష్ణోగ్రతలు..

మాండుస్ తుఫాను కారణంగా రాయలసీమ జిల్లాలు వణికిపోతున్నాయి. ఎడతెరిపి లేని వర్షాలు, చలిగాలులు అన్నదాతలను, సామాన్యులను భయపెడుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. దీంతో ఎక్కడికక్కడ విద్యుత్ స్తంభించిపోయింది. గజగజ వణికే చలిలో కాలు బయట పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. జిల్లావ్యాప్తంగా 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచడంతో పాటు వర్షాలు పడ్డాయి. గూడూరు డివిజన్లో 73 మి.మీ వర్షపాతం నమోదైంది.

ఎఫెక్ట్

### విమానాలకు తుఫాను ఇబ్బంది

తుఫాను కారణంగా విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దట్టమైన పొగమంచు ఆకాశాన్ని ఆవహించడంతో రేణిగుంట విమానాశ్రయంలో ఇబ్బందులు ఏర్పడ్డాయి.

వాకాడు, కోట మండలాల్లో సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. వాకాడు మండలంలోని వైట్ కుప్పం సముద్రం 50 మీటర్ల వరకు ముందుకురావడంతో మత్స్యకారులు భయాందోళనకు గురయ్యారు. తూపిలిపాళెం, కొండూరుపాలెం, పూడిరాయదొరువు సముద్రతీరాల్లో 5 మీటర్ల మేర కెరటాలు ఎగిరెగిరి పడుతున్నాయి. వర్షాలకు ఉప్పుటేరులో నీటి ఉధృతి పెరగడంతో పంబలి, కాకివాకం, శ్రీనివాససత్రం గ్రామాలకు వెళ్లే మట్టిరోడ్లపై వరదనీరు చేరడంతో రాకపోకలు స్తంభించాయి.



LISTEN

రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు నిలయంగా మార్చడాన్ని నిరసిస్తూ కడపలో దున్నపోతుకు వినతిపత్రం ఇస్తున్న తెలుగు యువత నేతలు

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఫీజు రీయింబర్స్మెంట్ సరిగా రావడం లేదని పలువురు విద్యార్థులు నా దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు బిల్లులు ఆపేశారని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేశారు.
- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



LISTEN

మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం నియోజకవర్గం, సీతారాంపురంలో గ్రామంలో పర్యటించి ఈ రైతు దగా ప్రభుత్వంలో రైతులు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ముప్పు

## తిరుపతిలో కుంభవృష్టి, పొంగుతున్న వాగులు

మాండూస్ శ్రీహరికోట, మహాబలిపురం మధ్య తీరం దాటింది. దీని ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. మండూస్ తుపాను శనివారం మధ్యాహ్నానికి బలహీనపడి వాయుగుండంగా మారింది. రాయలసీమ జిల్లాలో వాగులు, వంకలు పొంగి పోర్లుతున్నాయి. గంటకు 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. దీంతో ఎక్కడికక్కడ భారీ వృక్షాలు, హోర్డింగ్‌లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. తిరుపతి, తిరుమలలో కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. తిరుమల మాడవీధుల్లో వరద నీరు పారుతుండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. స్థానిక అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు.

మానవహక్కుల ఉల్లంఘన

## అవినీతి ఏ రూపంలో జరిగినా నేరమే..!

ఉచితాలకు అలవాటు పడ్డ జనం
దేశంలో పెరిగిపోతున్న అవినీతి

లంచం ఇవ్వడం తీసుకోవడం రెండూ చట్టరీత్యా నేరాలే.. లంచాన్ని సామాన్యంగా కాని పనులు చేయించుకునే విధంగా ప్రభుత్వ అధికారుల్ని, పదవులలో ఉన్నవారిని ఒప్పించి పనులు చేయించుకుంటూ ఉంటారు. అసలు లంచం ఏ రూపంలో జరిగినా కూడా అది నేరంగానే పరిగణిస్తారు. లంచం డబ్బుల రూపంలోనో, లేదా వస్తువు రూపంలోనో పొందుతూ ఉంటారు. ఇది నేరమని తెలిసీ చేసే వారు ఉన్నారు. అధిక ఆశ, పదవీ వ్యామోహం, కూడబెట్టుకోవాలనే కాంక్ష వల్ల ఇలా జరుగుతుంది. అధికారులు ఇంకా కూడబెట్టాలని, బీదవారు పనులు త్వరగా చేయించుకోవాలని సాగే దందాకు మనం పెట్టుకున్న పేరు లంచం, అవినీతి. ఇది మనిషి విలువలను పతనానికి తొక్కేస్తుంది. మనిషిగా ఉండవలసిన నీతిని వదిలి, ఆశతో చేసే తప్పు అవినీతి పరునిగా సంఘంలో నిలబెడుతుంది. అవినీతి అనేది అధికారాన్ని దుర్వినియోగం చేసే, లంచాలు తీసుకునే, మోసానికి దారితీసే చర్య అయితే ప్రతి సంవత్సరం డిసెంబర్ 9వ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. సమాజంలో కాస్తన్నా మార్పురావాలనే ఆలోచనతో జరుపుకునే రోజు ఇది. అవినీతి చిన్నగా మొదలై ఏడు తలల విషనాగులా మారిపోయింది. ఒక్క భారత దేశంలోనే అవినీతి పుట్టలు కోకొల్లలుగా ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయాలలో ఉన్నంత అవినీతి మరెక్కడా లేదు. అవినీతి అడ్రస్ రాజకీయాలే. ఇది ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంది. కనీస మౌలిక వసతులు కూడా ఇవ్వకుండా రోజు రోజుకూ బీదవారిగా మార్చేస్తుంది. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకూ దేశాల నుంచి విదేశాల వరకూ అన్ని చోట్లా అవినీతి పంజా విసురుతూనే ఉంది. అవినీతి వల్ల మానవహక్కుల ఉల్లంఘన జరుగుతుంది. దీనితో నేరాలు పెరుగుతున్నాయి. ఉన్నవాడిని కొట్టి బీదవాడు బీదవాడిని కొట్టి ఇంకా బీదవాడు అవినీతిలో బ్రతుకుతున్నారు. బీదరికంలో ఉన్న దేశాలలో అవినీతి తక్కువగానే ఉంటుంది. అదే అభివృద్ధి చెందుతున్న దేశాలలోఅవినీతి జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

వితరణ

## టిడిపితోనే బిసిలకు న్యాయం: ఎన్నారైలు

వెనుకబడిన తరగతులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉన్నదని ప్రవాసాంధ్రులు వెల్లడించారు. రెండు తెలుగురాష్ట్రాల అధ్యక్షులుగా బిసివర్గాలకు చెందిన వారిని నియమించటమే అందుకు తార్కాణమన్నారు. కువైట్‌లో ఎన్ఆర్ఐ తెలుగుదేశం ఆధ్వర్యంలో 'బిసిద్రోహి జగన్' పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దిన ఈశ్వరనాయుడు వేగి వెంకటేష్ అప్పాది . ఈడివుగంటి దుర్గా ప్రసాద్, షేక్ చాన్‌బాషా, కుదరవల్లి సుధాకరరావు ఉన్నారు.



ఆగ్రహం

## అక్రమ తవ్వకాలపై హైకోర్టు సీరియస్

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సొంత ఇలాకా కడప జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇసుక అక్రమాలపై నిపుణుల ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని కడప కలెక్టర్‌ను ధర్మాసనం ఆదేశించింది. వెదురూరు రీచ్ ఇసుక తవ్వకాల్లో భారీ స్థాయిలో అక్రమాలు జరుతున్నాయని మైదుకూరు, కమలాపురం టీడీపీ ఇన్‌చార్జ్‌లు పుట్టా సుధాకర్ యాదవ్, పుత్తా నరసింహారెడ్డి పలుమార్లు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే.

# కృష్ణలంకలో 'ఇదేం ఖర్మ'కు విశేష స్పందన

విజయవాడ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ కృష్ణలంకలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలను ప్రజలకు వివరించారు. అనంతరం స్వయం ఉపాధి చేసుకునేందుకు చింతల అన్నారావుకి 25వేల విలువ చేసే బడ్డీ కొట్టును పంపిణీ చేశారు. మసీద్ ఏరియాలో టిడిపి నేతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



LISTEN

కృష్ణలంకలో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె స్వయం ఉపాధి కింద 25వేల విలువైన బడ్డీ అందజేశారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1935



మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి. కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేశారు. మేధావి. సంక్షోభ పరిష్కర్తగా పేరొందారు.

40 వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

ఆదివారం, 11 డిసెంబర్ 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



ప్రధాన మంత్రి హెదాలో ఆంధ్రప్రదేశ్ పర్యటనకు విచ్చేసిన రాజీవ్ గాంధీకి స్వాగతం పలుకుతున్న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు

## పోలవరానికి ఇదేం దుస్థితి?

జగన్ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి పోలవరం ప్రాజెక్టు పడుకుంది. ఇప్పుడు జూన్ 2024 నాటికి కూడా ఈ ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశం లేదు అని కేంద్ర జల్ శక్తి మంత్రి విశ్వేశ్వర్ తుడు తాజాగా పార్లమెంటులో చెప్పారు. ప్రాజెక్టు పూర్తికి జగన్ ప్రభుత్వం చెప్పిన మూడు తేదీలు గడిచి పోయాయి. తాజాగా 2024 కూడా ఆఖరు అవ్వాల్సిందే అని కేంద్రం చెపుతోంది. నిజానికి సింహభాగం పని తెలుగుదేశం హయాంలో పూర్తయింది. అయితే వైసిపి వచ్చిన తర్వాత, ప్రాజెక్టు మీద అంతకుముందు ఉన్న ఫోకస్ లేదు. 2020, 2022 సంవత్సరాల్లో వచ్చిన వరదల మూలంగా ప్రాజెక్టు పనులు డిలే అయ్యాయి అని కేంద్ర మంత్రి అన్నారు. ఆ వరదలు వచ్చిన సమయంలో గాని, ఆ తర్వాత డయాఫ్రం వాల్‌కి డ్యామేజి అయినప్పుడు గాని, రాష్ట్ర ప్రభుత్వం, ఆ ప్రభుత్వంలోని నీటి పారుదల శాఖ మంత్రులు అనిల్ కుమార్, అంబటి రాంబాబు పట్టించుకున్న పాపాన పోలేదు. ఆ తర్వాత తీరిగ్గా, తెలుగుదేశం ప్రభుత్వం తప్పిదాల వల్లే ఈ ప్రమాదం జరిగిందని చెప్పి తప్పించుకున్నారు. 1400 మీటర్ల పొడవున్న డయాఫ్రం వాల్‌లో 800 మీటర్ల పొడవున రెండు చోట్ల డ్యామేజ్ జరిగిందని చెబుతున్నారు. ఇంతకాలం తర్వాత, ఈ డ్యామేజని స్టడీ చేసే బాధ్యతని నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ నిపుణులకి అప్పచెప్పారు. అయితే రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, ఈ అధ్యయనానికి అయ్యే రూ.85 లక్షలను ప్రభుత్వం ఇంత వరకు శాంక్షన్ చేయలేదు. ఈ డబ్బుని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరుతున్నా, ఇంతవరకు రిలీజ్ కాలేదు.

## అంగన్‌వాడీ పోస్టుల్లో మరో డ్రామాకు ప్లాన్

అంగన్‌వాడీ సూపర్ వైజర్ల పోస్టుల భర్తీలో వైసీపీ సర్కార్ మరో డ్రామాకు తెర లేపింది. 540 శాశ్వత పోస్టుల అంశం కోర్టులో ఉండడంతో తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టడానికి నిర్ణయించింది. అంగన్వాడీ కార్యకర్తల్లో సీనియర్లను ఇన్‌చార్జి సూపర్వైజర్లుగా నియమించాలని ప్రభుత్వం పథక రచన చేసింది. ఇందులో అనుయాయులకు పెద్దపీట వేయాలన్నది డ్రామాలోని ముఖ్యమైన అంశం. గ్రామ సచివాలయాలలో వలంటీర్ల మాదిరిగా ఈ సూపర్వైజర్లను వినియోగించుకోవాలని వైసిపి సర్కార్ భావన. ఇలా చేస్తే మిగతా కార్యకర్తలపై పని భారం పెరుగుతుంది. అయా కేంద్రాల్లో నిర్వహణ లోపాలు తలెత్తితే ఎవరు బాధ్యత వహిస్తారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

## ప్రజా నాయకుడిగా తనను తాను మలుచుకున్న లోకేశ్




ఎస్.ఎస్.ప్రసాద్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తండ్రికి దీటైన తనయుడిగా రాటుదేలుతున్నారు. పార్టీ కార్యకర్తలకు భవిష్యత్ ఆశా దీపంగా క్షేత్ర స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. ఆ దిశగా పార్టీ యంత్రాంగంలో భరోసా నింపడంలో కృతకృత్యులయ్యారు. టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మనుమడిగా, అంతర్జాతీయ స్థాయిలో గొప్ప దార్శనికుడిగా గుర్తింపు పొందిన చంద్రబాబు కుమారుడిగా, తెలుగు చలనచిత్ర రంగంలో రారాజుగా వెలుగొందుతున్న నందమూరి బాలకృష్ణ అల్లుడిగా లోకేశ్‌పై సహజంగానే



వారసత్వ ముద్ర ఉంటుంది. అయితే, అద్భుత పనితీరు, స్వయంకృషితో వారసత్వ చట్రం నుంచి బయటపడి అసలు సిసలైన ప్రజానాయకుడిగా తనను తాను మలచుకున్నారు. దీంతో అధికార పార్టీకి చంద్రబాబుతో పాటు లోకేశ్ కూడా టార్గెట్ అయ్యారు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి లోకేశ్ పరాజయం చెందారు. వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచి విజయం సాధించి సత్తా చాటాలని చూస్తున్నారు. నియోజకవర్గంలో గడప గడపకూ తిరుగుతూ అహరహం శ్రమిస్తున్నారు. టీడీపీకి సురక్షితమైన అసెంబ్లీ స్థానాలు ఉన్నప్పటికీ మంగళగిరినే ఎంచుకోవడం లోకేశ్ నాయకత్వ పటిమకు నిదర్శనం. మూడు దశాబ్దాలుగా పార్టీ పతాకమే ఎగరని నియోజకవర్గం నుంచి గెలుపు ఆషామాషీ కాకపోయినా తనకు తానుగా ఆ సవాల్‌ను ఏర్పరచుకుని ముందుకు సాగుతున్నారు. టీడీపీకి ప్రస్తుతం గట్స్ ఉన్న నాయకుల అవసరం ఉంది. లోకేశ్ దానిని భర్తీ చేశారు. మంగళగిరి నియోజక వర్గంలో లోకేశ్ చొచ్చుకుపోతున్న తీరు, ప్రజల్లో పెరుగుతున్న ఆదరణతో అధికార పార్టీలో ఆందోళన అధికమవుతోంది. ఎన్నికలకు వెళ్లకముందే లోకేశ్ సత్తా ఏమిటో అధికార పార్టీకి అవగతమవుతోంది. ఓడిన చోటే ప్రజా హృదయ విజేతగా నిలవాలనే పని చేస్తున్నారు. గెలుపును ఒక సవాల్‌గా తీసుకొని ముందుకు సాగుతున్నారు.

WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసిపి పాలనలో హంగులే తప్ప అభివృద్ధి శూన్యం. బిసిలకు జగన్ ఏమి చేశారు. మూడున్నరేళ్ల కాలంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ అయిన తీసుకొచ్చారా? ప్రజలే గుణపాఠం చెబుతారు.
– బగ్గు రమణమూర్తి, మాజీ ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### రైతు ఆత్మహత్యల్లో ఎపి మూడో స్థానం జగన్ ఘనతే: మర్రెడ్డి

రైతుల ఆత్మహత్యలలో ఏపీ మూడో స్థానంలో నిలిపి ఘనత జగన్‌కే దక్కుతుందని టీడీపీ నేత, తెలుగురైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. మూడున్నరేళ్ల పాలనలో అన్నదాతల ఆత్మహత్యల్లో, దేశంలో రాష్ట్రాన్ని 3వస్థానంలో నిలిపిన జగన్, ఉత్తుత్తి సమీక్షలు ఊకదంపుడు ఉపన్యాసాలకే రైతుసంక్షేమాన్ని పరిమితం చేసి, వ్యవసాయరంగాన్ని గాలికివదిలి, అన్నదాతల కష్టాన్నికూడా అప్పనంగా దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి 100మంది రైతుల్లో 94 మంది అప్పులఊబిలో ఉన్నారని కేంద్రగణాంకాలు చెప్పడం జగన్ ప్రభుత్వపనితీరుకి నిదర్శనమన్నారు.



### అంగన్వాడీ సిబ్బందిపై జగన్ ప్రభుత్వం కక్ష: ఆచంట సునీత

అంగన్వాడీల జీవితాలతో జగన్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని డ్వాక్రా సాధికార సంఘం అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. మూడున్నరేళ్లుగా వారికి సకాలంలో జీతాలు ఇవ్వని ప్రభుత్వం వారికి టార్గెట్లు పెడుతూ , పని భారం మోపి తీవ్ర ఒత్తిడికి గురిచేస్తూ వారి ప్రాణాల మీదకు తేవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. తనిఖీల పేరుతో ఉన్నతాధికారులు వేధించడంతో మానసిక ఒత్తిడికి గురై తూర్పుగోదావరి జిల్లా ,అనంతపురం జిల్లాల్లో ఇద్దరు అంగన్వాడీ కార్యకర్తలు మృతి చెందారన్నారు. ఇవి ప్రభుత్వ హత్యలే. తిరుమల వెళ్లడానికి సెలవు అడిగిందని లక్ష్మీదేవిని వేధించడం ఎంతవరకు సమంజసమన్నారు.



### గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదులో ఏపీలోనే అవకతవకలు: అశోక్

గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదులో ఏపీలోనే లెక్కకుమించి అవకతవకలు జరిగాయని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు అన్నారు. నమోదులో ఆన్ లైన్, ఆఫ్ లైన్ పద్ధతిని అవలంభించారని, ఆఫ్ లైన్ విధానం అంటే ప్రభుత్వకార్యాలయాల్లో అధికారుల పరిశీలనలో జరిగే ఓటర్ల నమోదు ప్రక్రియ. దీనిలోనే ప్రభుత్వం భారీగా అవకతవకలకు పాల్పడిందన్నారు. దరఖాస్తుల్లో నెల్లూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాలనుంచే 78వేల దరఖాస్తులు రావడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. దరఖాస్తులు వచ్చినంతవేగంగా. ఓటర్లుగా నమోదు కావడానికి వచ్చే గ్రాడ్యుయేట్ల సందడి లేకపోవడం అనుమానాలకు తావిచ్చిందన్నారు.



### జగన్‌ది టెర్రరిజం విధానమే: మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ

టెర్రరిజం విధానాలతోనే వచ్చే ఎన్నికల్లో జగన్ 175 స్థానాలు గెలవాలి అకుంటున్నారని మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ అన్నారు. ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్, ఇరాక్, శ్రీలంక వంటి దేశాల్లో టెర్రరిజం ఎక్కువగా ఉంటుందని చెప్పుకునేవాళ్లం. కానీ జగన్ సిఎం అయ్యాక ఆయన ప్రభుత్వం రాష్ట్రంలోనే టెర్రరిజాన్ని పెంచి పోషిస్తోంది. వాలంటీర్ వ్యవస్థద్వారా ఏమైనా చేయొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే వారిద్వారా ప్రతిపక్షపార్టీలను బెదిరించడం, ప్రజలను భయపెట్టడం, ప్రభుత్వసభలకు జనాలను తరలించడం, వంటిపనులు చేయిస్తోందన్నారు. ఈ ప్రభుత్వం అన్నివర్గాలకు కీడు చేసిందనే భావనలో ప్రజలలో ఉందన్నారు.

## ఇదేం ఖర్మ

### బీసీలపై నేరాలు-ఘోరాలు



బిసిల బాధలు పోవాలంటే... జగన్ పోవాలి
బిసిలు బాగుపడాలంటే.. బాబు రావాలి

LISTEN

బిసిలు బాగుపడాలంటే.. బాబు రావాలి. బిసిలపై ప్రభుత్వం కక్ష సాధిస్తుంది. 'ఇదేం ఖర్మ' బిసిల బాధలు పోవాలంటే జగన్ పోవాలి.

### లక్షల జీతాల ఉద్యోగాలు రెడ్డి వర్గానికే... 5 వేల జీతాల వాలంటీర్ గిరి బడుగులకా..?




2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీలు భర్తీ చేయకుండా బిసి, ఎస్సీ, ఎస్టీలకు 70% ఉద్యోగాలు ఎగనామం

మెగా డీఎస్సీకి పంగనామం పెట్టాడు...
6 లక్షల మందికి నిరుద్యోగ భృతి రద్దు చేసిన జగన్‌రెడ్డి

LISTEN

బిసిలకు తక్కువ జీతాలు తన సామాజికవర్గానికి లక్షల జీతాలు 'ఇదేం ఖర్మ': బిసి, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాలు ఎగనామం పెట్టిన జగన్ సర్కార్

# చెరువులను తలపిస్తున్న రోడ్లు

## నరకం చూస్తున్న వాహనదారులు

### ఆవేదన



తుపాను ప్రభావంతో వర్షాలు పడుతున్నాయి. పలు ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. అంతంతమాత్రంగా ఉన్న రోడ్లు తెరపిలేకుండా కురుస్తున్న వర్షానికి మరింత ఛిద్రంగా మారాయి. రోడ్ల మీద ప్రయాణించడానికి జనం అవస్థలు పడుతున్నారు. వాహనదారులకు రోడ్లు నరకం చూపిస్తున్నాయి. రోడ్లపై గుంతలు మినీ బావులను తలపిస్తున్నాయి. వర్షానికి గుంతల్లో నీరు చేరి ప్రయాణికులను ప్రమాదాలపాలు చేస్తున్నాయి. రోడ్లు సరిగా లేకపోవడంతో ఇబ్బందిపడాల్సి వస్తోంది. విద్యార్థులు స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. చాలా చోట్ల ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళ్లాలంటే బురదలో నడవాల్సిందే. అధికారులు సైతం అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన రోడ్లను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు. దెబ్బతిన్న రోడ్ల మీద నడవాలంటే పెద్ద యుద్ధానికి వెళ్లినట్లు వుంటుంది అని ప్రజలు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేస్తున్నారు.
అంతేకాకుండా ముసురు వర్షంతో సాగులో ఉన్న పైర్లు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

## పర్యాటకం.. సంస్కృతి

టూర్లకు వెళ్లేవారు మీ వస్తువులను స్మార్ట్‌గా ప్యాక్ చేస్తే, ప్రయాణం హాయిగా ఉంటుంది. లగేజీ ప్యాకింగ్ గందరగోళంగా ఉంటే ప్రయాణం క్లిష్టంగానే అవుతుంది. బడ్జెట్ కూడా ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చు.



# ఆనందంగా ఆహ్లాదంగా పాపికొండల పడవ ప్రయాణం

పాపికొండల విహారయాత్ర సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు పర్యాటకులకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. ప్రకృతి అందాలు పర్యాటకులను ఆకర్షిస్తుంటాయి. పూర్తిగా గోదావరి నదిపైసాగే లాంచీ ప్రయాణం. ఆ లాంచీలోనే ఆటపాటలు, నృత్యాలు, రుచికరమైన భోజనం, గిరిజనులు తయారుచేసే వెదురు బొమ్మలు, వస్తువులతో పాటుగా అక్కడ మాత్రమే దొరికే 'బొంగు చికెన్' వంటివి ప్రత్యేకం. పోచవరం నుంచి పాపికొండలు వెళ్లి, తిరిగి వచ్చేంతవరకు సెల్‌ఫోన్ సిగ్నల్స్‌లేని ప్రశాంతమైన యాత్ర ఇదొక్కటే అంటే అతిశయోక్తి కాదు! సీజన్ కావడంతో భద్రాచలానికి యాత్రికులు, భక్తులు అధికంగా వస్తుంటారు. ముఖ్యంగా వారాంతపు సెలవులు, ప్రత్యేకరోజుల్లో భారీగా పోటెత్తుతారు.

## ఇలా చేరుకోవచ్చు

ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా వీఆర్‌పురం మండలం పోచవరం ఫెర్రీ పాయింట్, దేవీపట్నం మండలం పోశమ్మ గండి ఫెర్రీ పాయింట్ వద్ద నుంచి బోటింగ్ ఉంటుంది. సోమవారం ఈ రెండు ప్రాంతాల నుంచి ఏపీ టూరిజం లాంచీలు ప్రారంభం కానున్నాయి. రెండు, మూడు రోజుల్లో మరికొన్ని లాంచీలు పర్యాటకులకు అందుబాటులోకి రానున్నాయి. తెలంగాణలోని పలు జిల్లాలనుంచి, హైదరాబాద్ నుంచి పాపికొండలకు వెళ్లాలనుకునేవాళ్లు.. అక్కడ రాత్రి బయలుదేరితే తెల్లవారి ఉదయం 6 గంటలకు భద్రాచలం చేరుకుంటారు. రైలు ద్వారానైతే కొత్తగూడెం వరకు వచ్చి, అక్కడి నుంచి బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో భద్రాచలానికి చేరుకోవచ్చు. ఉదయం 8గంటలలోపు శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనం చేసుకుని పాపికొండల యాత్రకు వెళ్లవచ్చు. యాత్ర ప్రారంభమయ్యే పోచవరం, భద్రాచలానికి 75 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో వెళ్లవచ్చు. పోచవరం పాయింట్ నుంచి ఉదయం 9.30-10.30 గంటల మధ్య 'జలవిహారం' ప్రారంభమవుతుంది. సాయంత్రం 4-5 గంటల వరకు తిరిగి పోచవరానికి చేరుకుంటుంది.

## పాపికొండల ప్యాకేజీ

పోచవరం నుంచి పాపికొండల యాత్రకు టికెట్ ధర పెద్దలకు రూ.930, పిల్లలకు రూ.730 ఉంటుంది. కళాశాల విద్యార్థులు గ్రూప్‌గా టూర్‌కు వస్తే వారికి రూ.830 చొప్పున వసూలు చేస్తారు. ఈ టికెట్లు భద్రాచలంలో లభిస్తాయి. తెలంగాణ టూరిజం ప్రత్యేక ప్యాకేజీ అందిస్తోంది. హైదరాబాద్ నుంచి మూడు రోజులపాటు ప్రత్యేక బస్సులో సాగే ఈ ప్యాకేజీలో భద్రాచలం, పర్ణశాల రామచంద్రస్వామి దర్శనం, పాపికొండల యాత్ర ఉంటాయి. వసతి, భోజన సదుపాయం ఉంటుంది. టికెట్ ధర పెద్దలకు రూ.4,999, పిల్లలకు రూ.3999గా నిర్ణయించారు. టికెట్లు టూరిజంశాఖ వెబ్‌సైట్‌లో లభిస్తాయి.



కళలు



## కూచిపూడికి ఆ పేరెలా వచ్చిందో తెలుసా

తెలుగువారి అతిప్రాచీన సాంప్రదాయ నృత్యరూపం కూచిపూడి. ఆంధ్రప్రదేశ్‌లోని కూచిపూడి భాగవత కళాకారులచే ప్రసిద్ధి పొందింది కాబట్టి ఈ నృత్యానికి కూచిపూడి నాట్యం అని పేరు వచ్చింది. ఈ నాట్యానికి సిద్ధేంద్రయోగి పితామహులు. వీరు రచించి రూపొందించిన భామాకలాపం బాగా ప్రాచుర్యం పొందింది. ఇది సంగీత పరమైన నాటకకళ. దీనిలో అభినయం, భావప్రకటనకు ప్రాధాన్యం ఉంటుంది. గొల్లకలాపం, యక్షగాన నృత్యనాటికలు, జయదేవుని గీతాలు క్షేత్రయ్య పదాలు, ఉషాపరిణయం, వంటివి కూచిపూడికి చెందిన ప్రసిద్ధ నాట్య విశేషాలు. ఈనాట్యంలో ప్రసిద్ధి చెందిన వారెందరో ఉన్నారు. వేదాంతం సత్యనారాయణ, లక్ష్మీనారాయణ శాస్త్రి, వెంపటి చినసత్యం, రాధా రాజారెడ్డి, శోభానాయుడు, యామినీ క్రిష్ణమూర్తి లాంటి వారెందరో ఉన్నారు

## కలంకారికి ప్రాణం పోస్తున్నారు

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలో మారుమూల పల్లె మాధవమాల గ్రామం. ఇక్కడ చేతివృత్తులతో బ్రతికే కుటుంబాలే ఎక్కువ. ఇక్కడి మహిళలు కలంకారికి ప్రాణం పోస్తున్నారు. మగువలు మగవారితో సమానమే అంటూ ఎలుగెత్తి చాటుతున్నారు. పురుషులకు సమానంగా సంపాదిస్తూ, తోటి మహిళామణులకి ఆదర్శంగా నిలుస్తున్నారు. చేతివృత్తుల నైపుణ్యాభివృద్ధి సంస్థ, రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ గ్రామంలో కలంకారీ వృత్తిపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు శ్రీకాళహస్తికి చెందిన కలంకారి వస్త్ర వ్యాపారి సహకారం అందించారు. నైపుణ్యం ప్రదర్శించిన 20 మందికి పైగా మహిళలు ప్రస్తుతం కలంకారిపై ఆధారపడి జీనోపాధి పొందుతున్నారు. అంతేకాకుండా ఆర్థికంగా రోజురోజుకి అభివృద్ధి సాధిస్తున్నారు. వీరేకాకుండా తమ గ్రామం చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని మహిళలకు కలంకారి కళపై శిక్షణ ఇస్తూ వారికి అండగా నిలుస్తున్నారు.



జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఆన్‌లైన్ రమ్మీకి ఇంకెంత మంది బలైతే గవర్నర్ స్పందిస్తారో తెలియదు. అనధికారికంగా వంద మందికి పైగా మరణించారు. తక్షణం స్పందించాలి.
– డాక్టర్ అన్బుమణి రాందాస్, పీఎంకె అధ్యక్షుడు





# అండమాన్ సముద్ర ప్రాంతంలో చిక్కుకుపోయిన రోహింగ్యాలు

బంగ్లాదేశ్‌లోని శిబిరాల నుంచి తప్పించుకున్న దాదాపు 160 మంది రొహింగ్యా శరణార్థులు ప్రయాణిస్తున్న పడవ ఇంజన్ చెడిపోవడంతో అండమాన్ సముద్ర ప్రాంతంలో చిక్కుకుపోయారు. శరణార్థుల్లో ఒకరు రొహింగ్యా హ్యూమన్ రైట్స్ ఇనిషియేటివ్ (ఆర్‌హెచ్‌ఆర్‌ఐ)ని సంప్రదించి, అండమాన్ దీవులకు ఆగ్నేయంగా ఇండోనేషియాలోని అచే వైపు డ్రిఫ్ట్ అవుతున్నట్లు చూపించిన కోఆర్డినేట్లకు సమాచారం అందించగలిగారు. "వారితో మాట్లాడిన తరువాత వారెక్కడ చిక్కుకుపోయారో మాకు వార్తలు లేవు. అటువంటి సముద్రంలో ప్రయాణించే శరణార్థులతో కలిసి పనిచేసే అన్ని ఏజెన్సీలకు మేము ఈ వ్యక్తులకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశా"మని ఆర్‌హెచ్‌ఆర్‌ఐ డైరెక్టర్ సబ్బిర్ క్యావ్ మిన్ పీటీఐకి ఫోన్‌లో తెలిపారు. అయితే, ఆర్‌హెచ్‌ఆర్‌ఐ ప్రకటనను ఇండియన్ కోస్ట్ గార్డ్ లేదా యూనిఫైడ్ అండమాన్- నికోబార్ కమాండ్ ధ్రువీకరించలేదు. తమకు సమాచారం లేదని, ఆర్‌హెచ్‌ఆర్‌ఐ ఇచ్చిన లొకేషన్‌లో రొహింగ్యా బోట్ భారత జలాల వెలుపల ఉన్నట్లు తెలుస్తోందని వాట్స్ యాప్ ద్వారా యూనిఫైడ్ అండమాన్-నికోబార్ కమాండ్ తెలిపారు. శరణార్థుల్లో ఎక్కువగా మహిళలు, పిల్లలున్నారు. రొహింగ్యా శరణార్థులు బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్‌లోని ఉఖియాలోని ప్రపంచంలోనే అతిపెద్ద శరణార్థి శిబిరం. కాగా, కుటుపలాంగ్ సమీపంలోని మరొక జనసాంద్రత కలిగిన శరణార్థి శిబిరంలోని బలుకాలి నుంచి వీరు తప్పించుకున్నారు.

అభివృద్ధికి

## నాగపూర్‌లో మోదీ పర్యటన, ప్రాజెక్ట్‌ల శంకుస్థాపన

నాగ్‌పూర్‌లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన 4,000 మంది పోలీసులు భద్రతా విధుల్లో పాల్గొంటారు. మోదీ తన పర్యటనలో రూ.75 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్, మెట్రో మొదటి దశను ప్రారంభిస్తారు.



కొత్త పద్ధతి

## దోమలకు నిలయాలైన నివాసాలకు ఫైన్

బిహార్ ఆరోగ్య శాఖ త్వరలో విధాన మార్పును అమలు చేయనుంది. ఇది దోమల ఉత్పత్తికి అవకాశం ఉన్న నివాసాలపై మునిసిపల్ బాడీలు జరిమానాలు విధించేందుకు వీలు కల్పిస్తుంది. ఈ ఏడాది బిహార్‌లో డెంగ్యూ కేసులు 13,233 నమోదయ్యాయి. వాటిలో 9,235 పాట్నాలోనే ఉన్నాయి.



దాడి

## పోలీస్‌స్టేషన్‌పై రాకెట్ లాంఛర్

పంజాబ్‌లోని తరన్ తరన్ జిల్లాలో అమృత్‌సర్-భటిండా హైవేపై ఉన్న సర్హాలి పోలీస్ స్టేషన్‌పై రాకెట్ దాడి జరిగిందని పోలీసులు తెలిపారు. రాకెట్ లాంఛర్ నుంచి దాడి జరిగినట్లు అనుమానిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం పాకిస్థాన్‌లో మరణించినట్లు అనుమానిస్తున్న హర్విందర్ సింగ్ అనే పేరుమోసిన గ్యాంగ్‌స్టర్ స్వస్థలం సర్హాలి.

ఆందోళన

## మామల్లాపురం వద్ద తీరం దాటిన మాండౌస్, నగరంపై తీవ్ర ప్రభావం



చెన్నైకి సమీపంలోని మామల్లాపురం వద్ద తీరం దాటిన మాండూస్ తుఫాను తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది. అయితే నగరం, దాని పరిసరాలపై ప్రభావం చూపింది. అనేక చెట్లను నేలకూల్చింది. ఇక్కడ గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ సహా పౌర సంస్థలు కూలిన చెట్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యాయి. నగరంలోని పలు ప్రాంతాలు, పరిసరాల్లో విద్యుత్ నిలిచిపోయింది. మాండూస్ ఉత్తర తమిళనాడు తీరంలో తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది. దాదాపు పశ్చిమ వాయువ్య దిశగా కదిలి, శనివారం మధ్యాహ్నానికి బలహీనపడి అల్పపీడనంగా మారిందని ఐఎండీ తెలిపింది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

మార్పు

## 'సలాం ఆరతి' కాదు 'నమస్కార'గా మార్పు

'సలాం ఆరతి' అనే ఆచారాన్ని 'నమస్కార'గా మార్చాలని కర్ణాటక అధికార బీజేపీ నిర్ణయించింది. మైసూరు పాలకుడు టిప్పు సుల్తాన్ కాలంలో 'సలాం ఆరతి' ఆచారం ప్రారంభమైంది. ఆయన మైసూరు రాజ్యం సంక్షేమం కోసం పూజలు చేశారు. కర్ణాటక ధార్మిక పరిషత్ చేసిన ప్రకటనలో గతంలో రాష్ట్ర పరిపాలన సంక్షేమం కోసం నిర్వహించే కర్మ ఇప్పుడు ప్రజల సంక్షేమం కోసం జరుగుతుందని పేర్కొంది. పాత పద్ధతికి స్వస్తి చెప్పి కొన్ని మార్పులతో కొత్త పద్ధతి చేపట్టనున్నది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

తైవాన్‌కు భారీ సైనిక సాయం అందించేందుకు అమెరికా సిద్ధమవడాన్ని వ్యతిరేకిస్తున్నాం. జాతీయ రక్షణ అధికార చట్టం పేరుతో ఆమోదిస్తున్న నిర్ణయాలను ఖండిస్తున్నాం.

-మావో నింగ్, చైనా విదేశాంగ అధికార ప్రతినిధి





LISTEN

జర్మనీ, ఫ్రాన్స్ రష్యాకు ద్రోహం చేస్తున్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపునకు సైనిక ఆపరేషన్ నిర్వహిస్తామని రష్యా అధ్యక్షుడు పుతిన్ తెలిపారు.

# ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపునకు సైనిక ఆపరేషన్

భవిష్యత్తులో ఉక్రెయిన్‌తో పలు ఒప్పందాలు కుదుర్చుకోవలసి ఉంటుందని, మిన్స్క్ ఒప్పందాలను అనుసరించి అలా చేయడం పట్ల జాగ్రత్తగా ఉండాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. 2014-15లో ఉక్రెయిన్, తూర్పు ఉక్రెయిన్‌లోని రష్యా మద్దతు ఉన్న వేర్పాటువాదుల మధ్య బెలారస్ రాజధాని మిన్స్క్‌లో కాల్పుల విరమణ ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఒప్పందం విషయంలో సహకరించిన జర్మనీ, ఫ్రాన్స్ ఇప్పుడు ఉక్రెయిన్‌కు ఆయుధాలు పంపిస్తూ రష్యాకు ద్రోహం చేశాయని పుతిన్ అన్నారు. అప్పటి జర్మన్ చాన్స్‌లర్ ఏంజెలా మెర్కెల్, జర్మనీ జైట్ మ్యాగజైన్‌లో ప్రచురించిన ఒక ఇంటర్వ్యూలో మిన్స్క్ ఒప్పందాలు, దాని రక్షణను నిర్మించడానికి ఉక్రెయిన్‌కు సమయం ఇవ్వాలని ప్రయత్నించాలని చెప్పారు. మెర్కెల్ వ్యాఖ్యలతో తాను నిరాశ చెందానని పుతిన్ అన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించడానికి సంభావ్య పరిష్కారంగా తాను ప్రత్యేక సైనిక ఆపరేషన్ ప్లాన్ చేయబోతున్నట్లు పేర్కొన్నారు. పుతిన్ తన వ్యాఖ్యల్లో అణుయుద్ధ సంభావ్యతను ప్రస్తావించారు. రష్యా ఒప్పందానికి సిద్ధంగా ఉంది. కానీ 2015 మిన్స్క్ ఒప్పందాలపై సందేహాస్పదంగా ఉందన్నారు. శీతాకాలంలో మిలియన్ల మందిని చలి, చీకటి ముంచెత్తినా క్రమబద్ధమైన దాడులకు వ్యతిరేకంగా నిరసనలు ఉన్నప్పటికీ ఉక్రెయిన్ ఎనర్జీ గ్రిడ్‌ను దెబ్బతీస్తూనే ఉంటానని పుతిన్ స్పష్టంచేశారు. రష్యా చమురు ఉత్పత్తిని తగ్గించవచ్చునని తెలిపారు.

పద్ధతి కాదు

## ఇరాన్‌తో రక్షణ చెలిమిపై రష్యాకు అమెరికా హెచ్చరిక

ఇరాన్‌తో రక్షణ చెలిమిపై రష్యాను అమెరికా హెచ్చరించింది. ఉక్రెయిన్, ఇరాన్ పొరుగుదేశాలు, ప్రపంచానికి హానికరమని జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ అన్నారు. ఉక్రెయిన్‌పై పుతిన్ దండయాత్రకు మద్దతుగా టెహ్రాన్ డ్రోన్లు అందించడంతో ఇప్పుడు రష్యా సైనిక సాయం అందిస్తోందన్నారు.



ఆగమనం

## స్వాగత సన్నాహాలు

పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ సుప్రీం నాయకుడు, మాజీ ప్రధాని, స్వీయ బహిష్కృత నేత నవాజ్ షరీఫ్ దేశానికి తిరిగి వస్తున్న సందర్భంగా స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పాలక పార్టీ ప్రకటించింది. ఆయన చికిత్స కోసం విదేశాలకు వెళ్లడానికి లాహోర్ హైకోర్టు నాలుగు వారాల అనుమతి ఇచ్చింది. నవంబర్ 2019లో ఆయన లండన్ వెళ్లారు. అవినీతికి పాల్పడి జైలుకెళ్లిన ఆయన పాకిస్థాన్‌కు తిరిగి రాలేదు.

## ఐదుగురికి చోటు

ఇటీవల మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ సందర్భంగా కెనడాలోని బ్రిటీష్ కొలంబియా ప్రావిన్స్ ప్రీమియర్ డేవిడ్ ఎబీ ఐదుగురు ఇండో-కెనడియన్లను మంత్రులుగా చేర్చుకున్నారు. వీరిలో అటార్నీ జనరల్‌గా నికీ శర్మ, విద్య, శిశు సంరక్షణ మంత్రిగా రచనా సింగ్, హౌసింగ్, ప్రభుత్వ హౌస్ లీడర్‌గా రవి కహ్లాన్, వాణిజ్య శాఖ సహాయ మంత్రిగా జగ్రూప్ బ్రార్, లేబర్ మంత్రిగా హ్యారీ బైన్స్ ఉన్నారు. వీరికి ఆయన అభినందనలు తెలిపారు.



న్యూయార్క్‌కు చెందిన అంతర్జాతీయ పబ్లిషింగ్ గ్రూప్ దిగ్గజం పెంగ్విన్ రాండమ్ హౌస్ ప్రస్తుత చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మార్కస్ డోహ్లె బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. దీంతో పెంగ్విన్‌కు భారతీయ సంతతికి చెందిన పబ్లిషింగ్ ఎగ్జిక్యూటివ్ నిహార్ మాలవీయ తాత్కాలిక సీఈఓగా నియమితులయ్యారు.

ఆంక్షలు

## ఉత్తర కొరియాకు సహకరించారో.. ఇక అంతే!

ఉత్తర కొరియా యానిమేషన్ స్టూడియోకు మెటీరియల్ సహకారం అందించినందుకు యాజమాన్యంలో ఉన్నందుకు భారతీయుడు సహా ఇద్దరు వ్యక్తులు, ఏడు సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక, మానవ హక్కుల దినోత్సవాల సందర్భంగా అవినీతి, మానవ హక్కుల ఉల్లంఘనకు జవాబు దారీతనాన్ని ప్రోత్సహించడానికి అమెరికా ఈ చర్య తీసుకున్నట్లు పేర్కొంది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'కాంతారా క్లైమాక్స్ విజువల్స్ నా మనసులోనే సిద్ధం చేసుకున్నా. నా ఆలోచనలను డీఓపీకి మాత్రమే చెప్పాను. అందుకే క్లైమాక్స్ ప్రేక్షకులలాగే మా చిత్రబృందానికి కూడా చివరి వరకు తెలీదు.'

– రిషభ్ శెట్టి, కన్నడ హీరో





**15** త్రివిక్రమ్ దర్శకత్వంలో మహేష్ హీరోగా నటిస్తున్న చిత్రం ఈ నెల 15న సెట్లోకి అడుగు పెట్టనుంది. మహేష్ అదే రోజు చిత్రీకరణలో పాల్గొంటారు.



## పూజా ఆశలన్నీ మహేష్‌బాబు సినిమాపైనే

మహేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతోన్న సినిమాపై పూజాహెగ్డే చాలా ఆశలు పెట్టుకుంది. ఎందుకంటే ఈ ఏడాది ఆమెకు ఆశించినంతగా విజయాలు రాలేదు. ఆమె నటించిన 'రాధేశ్యామ్', 'బీస్ట్', 'ఆచార్య' ప్రేక్షకుల్ని అంతగా ఆకట్టుకోలేకపోయాయి. దీనికితోడు పవన్‌కల్యాణ్‌తో చేయాల్సిన 'భవదీయుడు భగత్ సింగ్' సందిగ్ధంలో పడగా, విజయ్ దేవరకొండతో చేయాల్సిన 'జనగణమన' ఆగిపోయింది. దీంతో ఇప్పుడామె చూపంతా తనచేతిలో ఉన్న మహేష్‌బాబు చిత్రంపైనే ఉంది. ఇప్పటికే షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, ఇప్పుడు కొత్త షెడ్యూల్ ప్రారంభించుకునేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఓ భారీసెట్‌ను సిద్ధం చేస్తున్నారు.



## రెండు దశాబ్దాల తర్వాత మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేస్తున్న పవన్

పవన్ కల్యాణ్‌కు మార్షల్ ఆర్ట్స్ అంటే చిన్నప్పటి నుండి మక్కువే అన్న విషయం తెలిసిందే. చిన్నప్పుడు ఆయన మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ కూడా తీసుకున్నాడు. పవన్ మొదటి సినిమా 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' నుండి 'జానీ', 'తమ్ముడు', 'ఖుషీ' వంటి పలు సినిమాల్లో మార్షల్ ఆర్ట్స్‌లో తన ప్రతిభ చూపించాడు. ఇక ఇదే ప్రధానంశంగా పవన్ 'జానీ' సినిమాను స్వీయ దర్శకత్వంలో రూపొందించిన విషయం తెలిసిందే. సినిమా ఫలితం ఎలా ఉన్నా మార్షల్ ఆర్ట్స్‌లో తను ఎంత ప్రవీణ్యుడో ప్రేక్షకులకు తెలిసేలా చేశాడు. ఇదిలా ఉంటే తాజాగా మార్షల్ ఆర్ట్స్‌పై పవన్ చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అవుతుంది.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 14న జరగనుంది.



## ఐఓఏ తొలి మహిళా అధ్యక్షురాలిగా పీటీ ఉష రికార్డు

భారతదేశపు దిగ్గజ అథ్లెట్, పరుగుల రాణి పీటీ ఉష భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దాంతో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన తొలి మహిళగా ఉష గుర్తింపు పొందారు. అంతేకాకుండా మహారాజా యాదవీంద్ర సింగ్ (1934, క్రికెట్) తర్వాత ఈ బాధ్యతలు స్వీకరించిన తొలి స్పోర్ట్స్ పర్సన్‌గా కూడా ఆమె ఘనత దక్కించుకున్నారు. ఈ ఎన్నికల్లో వేరెవరూ నామినేషన్‌లు దాఖలు చేయకపోవడంతో పీటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

### నేటి మ్యాచ్‌లు

న్యూజిలాండ్ ఉమెన్ x బంగ్లాదేశ్ ఉమెన్
(మ.3.30 నుంచి)

## ఇషాన్ డబుల్ సెంచరీ, కోహ్లీ శతకం బంగ్లాదేశ్ ముందు భారీ టార్గెట్




చివరిదైన మూడో వన్డేలో భారత ఆటగాళ్లు రెచ్చిపోయి ఆడారు. నామమాత్రమైన ఈ మ్యాచ్‌లో యువ ఓపెనర్ ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. శిఖర్ ధావన్ ఔటయ్యాక క్రీజ్‌లోకి వచ్చిన కోహ్లీ మరోసారి క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇషాన్, కోహ్లీ బౌండరీలతో బంగ్లా బౌలర్లకు చుక్కలు చూపించారు. ఈ క్రమంలోనే ఇషాన్ వన్డేల్లో వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించాడు. అతను 204 రన్స్ చేసి ఔట్ అయ్యాడు. ఆ తర్వాత కింగ్ కోహ్లీ శతకం చేశాడు. ఇది కోహ్లీకి 72వ అంతర్జాతీయ సెంచరీ. అత్యధిక సెంచరీ జాబితాలో అతను రికీ పాంటింగ్‌ను దాటేశాడు. భారత జట్టు జోరు చూస్తే 450 స్కోర్ చేస్తుందని అనిపించింది. కానీ 113 రన్స్ వద్ద కోహ్లీ వెనుదిరిగాడు. మరోసారి కేఎల్ రాహుల్ 8 రన్స్, శ్రేయాస్ అయ్యార్ 3 స్కోర్‌తో నిరాశ పరిచారు. చివర్లో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ (20 రన్స్) , వాషింగ్టన్ సుందర్ (37 పరుగులు) ధాటిగా ఆడడంతో భారత్ 400 పరుగులు చేసింది. అయితే చివరి ఓవర్లలో వరుసగా వికెట్లు కోల్పోవడంతో బంగ్లాదేశ్‌కు ఇండియా 410 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. భారీ లక్ష్య ఛేదనను ప్రారంభించిన బంగ్లాదేశ్‌ను భారత బౌలర్లు తొలి ఓవర్లలోనే దెబ్బకొట్టారు. వార్తలు అందే సమయానికి బంగ్లా 88 పరుగులకు 3 వికెట్లు కోల్పోయింది.

చైతన్యరథం

> రైతుల ఆత్మహత్యలు, ప్రజల సమస్యలకు కారణాలు విశ్లేషించాలి. సత్వర స్పందనతో ప్రణాళిక అమలుపరిచి అన్నదాతలకు అండగా నిలవాలి. ప్రజలను పక్కదారి పట్టించే ప్రకటనలకు స్వస్తి పలకాలి.
>
> \- అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు



వసంతాల తెలుగుదేశం

# రైతు ఆత్మహత్యలు ఆందోళనకరం: చంద్రబాబు

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరగడంపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడేళ్లలో 1,673 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం దారుణమన్నారు. ప్రజాసమస్యలను పక్కనపెట్టి సమైక్య రాష్ట్రంపై ప్రకటనలు ఇవ్వడంపై ఆయన ధ్వజమెత్తారు. విభజన చట్టం ప్రకారం రావాల్సిన నిధులపై ఏనాడూ నోరు మెదపని వైసీపీ ప్రభుత్వం సమైక్య రాష్ట్రం అంటూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. టిడిపి హయాంలో వ్యవసాయ రంగంలో గణనీయమైన పురోగతి సాధించామని, ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల కారణంగానే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన కంటే వైసీపీ పాలన కారణంగానే ఎక్కువ నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అన్నదాతలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.





## మృత్యు కుహరంలోకి జారుకుంటున్న అన్నదాతలు

ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతల పరిస్థితి దారుణంగా తయారైంది. ఒకపక్క ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, మరోవైపు అప్పులభారంతో రైతులు మృత్యుకుహరంలోకి జారిపోతున్నారు. రైతు ఆత్మహత్యలలో ఏపీ దేశంలోనే మూడో స్థానంలో వున్నట్టు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా స్పష్టం చేసింది. తెలుగుదేశం హయాంలో 2014 నుంచి 19 వరకు 473 మంది రైతులు మరణించినట్టు ప్రస్తుత ముఖ్యమంత్రి శాసనసభ వేదికగా ప్రకటించారు. ప్రస్తుతం మూడేళ్లలోనే అంతకు నాలుగింతలు అధికంగా మృత్యువాత పడ్డారు. ప్రభుత్వ పథకాలేవీ రైతన్నలకు సాంత్వన చేకూర్చలేక పోతుండటంతో వారిపై అప్పుల భారం అంతకంతకూ పెరిగిపోతోంది. ప్రతిరోజూ సగటున ముగ్గురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటం రాష్ట్రంలో పరిస్థితికి దర్పణం పడుతోంది. కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారయింది. మానవ హక్కుల వేదిక, రైతు స్వరాజ్య వేదిక అంచనాల ప్రకారం గడచిన మూడేళ్లలో 2,112 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిలో కేవలం 718 కుటుంబాలకు మాత్రమే ప్రభుత్వ సాయం అందింది. ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు రూ.7 లక్షలు ఇస్తామన్న ప్రభుత్వ హామీ గాలిలోనే వేలాడుతోంది.

### సంక్షిప్తం

**సంక్షేమం సున్నా**

రైతన్నల సంక్షేమం కోసం టీడీపీ హయాంలో పలు పథకాలు అమలయ్యాయి. వాటిలో ప్రధానమైన సున్నా వడ్డీ పథకం, పంట నష్టపరిహారం, పంటల భీమా, రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ పథకాలు వైసీపీ ప్రభుత్వంలో అగమ్య గోచరంగా మారాయి.

**చంద్రన్న సాయం**

రైతులను ఆదుకునేందుకు చంద్రన్న ప్రభుత్వం రాయితీపై విత్తనాలు, ఎరువులు, యంత్ర పరికరాలు ఇచ్చింది. ఉద్యానవన రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, సూక్ష్మ పోషకాలతో పాటు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం చేసింది.

**బకాయిల పెండింగ్**

రైతు భరోసా కేంద్రాలు వైసీపీ నేతల అవినీతికి నిలయంగా మారాయి. ఏ పంటకూ మద్దతు ధర దక్కడం లేదు. ధాన్యాన్ని అరకొరగా కొనుగోలు చేస్తుండటంతో ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది. ధాన్యం బకాయిలు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి.

### అప్పు పిడుగు

రాష్ట్రంలో ఒక్కొక్క రైతు కుటుంబంపైన సగటున 2,45,554 అప్పు ఉన్నట్లు జాతీయ గణాంక కార్యాలయం సర్వేలో తేలింది. దేశవ్యాప్తంగా రైతుల అప్పు సగటున రూ.74,121 ఉంది. ప్రభుత్వ వ్యవసాయ విధానాలు, సంస్థాగత రుణాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో రైతులు వ్యవసాయ అవసరాల కోసం ప్రేవేటు రుణాలపైనే ఆధారపడాల్సిన వస్తుంది.



LISTEN

విత్తు విత్తిన నాటి నుంచి పంట చేతికొచ్చే వరకు అన్నదాతలకు అడుగడుగునా తంటాలే. పాలకుల కంటే ప్రకృతినే ఎక్కువగా నమ్ముతారు.

ఆందోళనకర

## రాష్ట్రంలో పెరిగిన ఆత్మహత్యలు



రాష్ట్రంలో రైతులతో పాటు, సాధారణ పౌరుల ఆత్మహత్యలు పెరిగాయి. 2017 నుంచి 2021 మధ్య 32,248 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు పార్లమెంటులో కేంద్రం స్పష్టం చేసింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో హ్యాపీ సండే వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఉత్సాహం పెంపొందింది. వైసీపీ హయాంలో సగటు మనిషి బతుకు భారమై వేలాది మంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొని ఉందనడంలో సందేహం లేదు.

హుళక్కు

## కేంద్రం పథకాలకు రాష్ట్రం వాటా శూన్యం

కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో సన్న, చిన్నకారు రైతులకు రాయితీలు అందకుండా పోతున్నాయి. దీంతో ప్రభుత్వ ప్రయోజనాలు లభించక రైతులు అధిక వడ్డీలకు అప్పుల చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అత్యధిక రుణ భారం ఉన్న రాష్ట్రాల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంది.



# వెల్లువెత్తిన జనసంద్రం

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం పొన్నూరు, బాపట్లలో జరిపిన రోడ్‌షో, బహిరంగ సభలకు జనం తండోపతండాలుగా వచ్చారు. వైకాపా ప్రభుత్వ విధానాల వల్ల అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతూ ఇదేం ఖర్మ అనుకుంటున్నారని చంద్రబాబు ఈ సభల్లో ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాలంటే జగన్‌ను దించాలని పిలుపునిచ్చారు. మాండౌస్ తుపాను కారణంగా శనివారం నాటి చంద్రబాబు పర్యటన రద్దయింది. షెడ్యూలు ప్రకారం బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం కావాల్సి ఉంది. స్టువర్టుపురంలో గిరిజన మహిళలతో భేటలో పాల్గొనాల్సి ఉంది. తుపాను కారణంగా ఇవన్నీ రద్దు చేసుకున్నారు.









